# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

ఫిబ్రవరి- ఏప్రిల్ 2019 వెల.రూ.10/-




❊ కె.శివారెడ్డిని వరించిన 'సరస్వతి సమ్మాన్' పురస్కారం

❊ 'ఫేస్‌బుక్, వాట్సాప్'లలో కవిత్వానికి వి(ని)లువ ఉంటుందా..?

❊ శత వసంతాల 'పిఠాపురం' గ్రంథాలయం

## II వ 'సోమేపల్లి' సాహితీ పురస్కారాల చిన్నకథలపోటీలలో ప్రథమ పురస్కారం రూ.2500/- పొందిన కథ



# సార్థకత

-కాయిలాడ రామ్మోహనరావు

9849345060

మిషన్ మీద నుంచి భూమి మీద పడగానే నాకు ప్రాణం వచ్చింది. ప్రపంచంలో ఎక్కడా జరగని వింత నా విషయంలోనే జరిగింది. మరో వింత ఏమిటంటే, మనుషులకు మించిన పరిజ్ఞానం నాకు పుట్టుకతోనే వచ్చింది. పుట్టిన వెంటనే నేను వాళ్ళలాగ ఏడవలేను. ఏడ్చినా ఎవరికి విన్పించదనుకోండి. అటు ఇటు చూసే లోపల నామీద నాలాంటి ప్లాస్టిక్ కవర్లు వందలకొద్ది వచ్చి పడుతుంటే నాకు ఊపిరి ఆడటంలేదు. దేవుడిచ్చిన ప్రాణం ఇప్పుడే పోయేటట్లుంది. ఆ దేవుడే కాపాడేడేమో! నా మీద పడిన కవర్లన్నీ జుర్రున జారి, వేరే దొంతిగా సెటిల్ అవుతున్నాయి. మా దొంతి మీద నేనే పైన ఉన్నాను. ఇప్పుడు హాయిగా ఉంది.

ఒకసారి మా కర్మాగారాన్ని పరికించి చూసాను. మరీ పెద్దది కాదు గాని, చాలా కవర్లే తయారవుతున్నాయి. మనుషుల్లాగే మాలోనూ రెండు వర్గాలున్నాయి. ధనవంతులు, పేదవాళ్ళలా కాకుండా, దళసరివి, పల్చనివి అని చెప్పుకోవచ్చు. మా దళసరి డెబ్బై మైక్రాన్లు మాలో ఇంకా ఎక్కువ దళసరివి ఉంటాయట. కానీ అవి ఇక్కడ తయారుకావు. మేము హెచ్చిపియి అంటే లోడెన్సిటీ ఇథిలిన్ నుంచి తయారయితే, రెండో వర్గం ఎల్డిపియి అంటే లోడెన్సిటీ పోలీఇథిలిన్ నుంచి తయారవుతుంది. వాటి దళసరి ఇరవై, ముప్పై మైక్రాన్ల కన్నా ఎక్కువ ఉండదు. అందుకే అవి తొందరగా చిరిగిపోయి ముక్కలైపోతాయి. మనిషి చచ్చిపోయి దెయ్యమైనా, వందో లేదా రెండు వందల ఏళ్ళకైనా పూర్తిగా నశించిపోతాడట. మాకు ఆ ప్రాప్తం లేదట, వందల ఏళ్ళు గడిచిన దెయ్యాలలాగా అలాగే ఉంటామట. అందుకే మా వాడకాన్ని తగ్గించమని సైంటిస్ట్‌లంతా గగ్గోలు పెడుతున్నారట.

గుట్టలు గుట్టలుగా పడివున్న ముడిపదార్థాలు తయారయిన కవర్లతో గందరగోళంగా ఉన్న ఫ్యాక్టరీ మిషన్ల మోతతో హోరెత్తిపోతున్న సమయంలో "మేడం గారొస్తున్నారు" అని ఎవరో అనగానే, కార్మికులందరు అలెర్ట్ అయిపోయారు. మేడం అంటే భారీ పర్సనాలిటీతో, ఆడంబరంగా ఉండే ఆవిడ వస్తుందని అనుకున్న నాకు, నా అంచనా తప్పని తెలుసుకోవడానికి క్షణం పట్టలేదు. సన్నగా, పొట్టిగా, కళ్ళజోడుతో కాస్త పెద్దరికం తెచ్చుకున్న ఒకావిడ లోపలికి వచ్చింది. ఈవిడా? ఇంత పెద్ద ఫ్యాక్టరీకి యజమాని అనుకుంటూ ఆశ్చర్యపోయాను. 'పిట్ట కొంచెం-కూత ఘనం' అన్నట్లు ఆవిడ మాటలకే వణికి చస్తున్నారందరు. స్టాక్స్ అన్ని రెడీ అయ్యాయో లేదో చెక్ చేసుకొని, నేనున్న గుట్ట దగ్గరకొచ్చి, నన్ను చేతుల్లోకి తీసుకో

**మీకు తెలుసా?:** 'సరస్వతి సమ్మాన్' పురస్కారం పొందిన ప్రఖ్యాత కవి కె.శివారెడ్డి కవితా సంపుటి పేరు 'పక్కకు ఒత్తిగిలితే'

**IIవ 'సోమేపల్లి' సాహితీ పురస్కారాల చిన్నకథలపోటీలలో**

**ద్వితీయ పురస్కారం రూ.1500/-పొందిన కథ**



# పండగొచ్చింది

**- బండి ఉష**

**9676377462**

"ఒరేయ్ బంగార్రాజు! పొలానికి నీళ్ళు పెట్టకుండా ఎక్కడికిరా తయారవుతున్నావు!" అని అడిగాడు తండ్రి వీర్రాజు.

"ఏమీ తెలియనట్లు అడగకు నాన్నా. ఈ ఇరవై రోజులు పొలానికి రాను" అన్నాడు బంగార్రాజు.

"తెలియకనే అడుగుతున్నానురా"

"ఓట్లు పండుగ కదా. అన్నీ నోట్లే. అక్కడికే వెళ్తున్నాను"

"ఏదో సామెత చెప్పినట్లు మూన్నాళ్ళ బాగోతానికి మూతి మీసాలు గొరిగించుకోవటం అంటే ఇదే. ఇల్లు ఒళ్ళు గుల్ల కావడమే" ఒకింత కోపంగా అన్నాడు వీర్రాజు.

"మీరు మారరు"

"ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి నీళ్ళు వేయకపోతే ఎండిపోతుందిరా"

"మనకు మంచి రోజులు వస్తున్నాయి నాన్నా. ఈ ఎకరం, అర ఎకరం మీద బ్రతకాల్సిన అవసరం లేదు"

"ఏరా... పొద్దు పొద్దున్నే తాగినావురా?" అంటూ వచ్చింది తల్లి కనకమ్మ.

"ఈ ఇరవై రోజులు పగలు రాత్రి ఏ తేడా ఉండదు" అంటూ కొడుకుని ఎత్తుకొని వచ్చింది బంగార్రాజు భార్య దుర్గ.

"ఏయ్! ఆపండి గోల. ఈ ఎలక్షన్లు కాగానే ఈ ఊరి యూత్‌కి నన్ను ప్రెసిడెంట్‌ను చేస్తానన్నాడు కప్పల నాయుడుగారు"

"పెద్దోళ్ళు వాళ్ళ పనులు చేయించుకోవడానికి అలానే చెబుతారురా. నువ్వెంత బాగా నమ్ముతున్నావు. ఆయన ఇప్పటికే మూడుసార్లు ఎమ్.ఎల్.ఎ అయ్యాడు. ఊర్లోవాళ్ళను ఎంతమందిని పైకి తెచ్చాడు" అన్నాడు వీర్రాజు.

"శుభం పలకమంటే ఇంకేదో అన్నట్టుంది" అన్నాడు బంగార్రాజు.

"నీకన్నా నాకు అనుభవం ఎక్కువుంది. చిన్నప్పటి నుంచి నేను ఆయనను చూస్తూనే ఉన్నాను. ఆయన క్రింద పనిచేసే వాళ్ళు ఎవరైనా పైకి వచ్చారా?"

"మనిషి ఎప్పుడూ ఒకేలా ఉండదు"

**వార్త: ఏప్రిల్ 14న విశాఖపట్నంలో 'విశాఖ రసజ్ఞ వేదిక' ఆధ్వర్యంలో 'గొల్లపూడి... అశీత పర్వం' కార్యక్రమం జరిగింది.**

కార్డు కథలు

# మామిడి రసం

-ఓట్ర ప్రకాష్‌రావు
9787446026

"ఈ రోజు మా మామగారింట్లో ఖరీదైన మామిడి రసం త్రాగానురా. ఒక గ్లాసు మామిడి రసం ఆరువేల రూపాయలు" అన్న వాసు మాటలు విని ఉలిక్కిపడ్డాను. వాసు అబద్ధాలు చెబుతూ ఎలా వెూనబోయింది తెలుసుకోవాలను కున్నాడు.

"వాసూ, అంత డబ్బుకు ఎన్ని మామిడి పండ్లు వచ్చాయి?"

"రెండు. ఆ రెండు పండ్లతో రసం తీయించి చేస్తే ఒక గ్లాసు వచ్చింది. అత్తయ్యా మామయ్యలకు చక్కెర వ్యాధి వల్ల త్రాగనన్నారు. అంత డబ్బు పెట్టి కొన్నావా అని మా ఆవిడ కోపంతో ఒక్క చుక్క కూడా త్రాగనని అనటంతో నేనే త్రాగాను.."

"ఆ రెండు మామిడి పళ్ళు ఎక్కడ కొన్నావు?"

"ఆన్‌లైన్‌లో..." అన్నాడు వాసు.

"మన వీధిలో బుట్టల్లో పెట్టుకొని ఇంటికొచ్చి అమ్ముతున్నారు. ఆన్‌లైన్లో అంటే మహిమగల పండ్లా?" అడిగాను.

"కొత్త కాయలు కొనుకొనటానికి మా మామగారు డబ్బిస్తామన్నారు. ముప్ఫై వేల రూపాయల కాయరా అవి. వేల రూపాయలకు ఆఫర్‌లో ఇస్తునట్లు ఆన్‌లైన్‌లో ప్రకటన చూసాను. మా మామయ్య అకౌంటు నుండి వారికి డబ్బు పంపాను. ఈ రోజు ఈ పార్శిల్ వచ్చింది. విప్పి చూస్తే అందులో రెండు మామిడి పండ్లు..." చావు కబురు చల్లగా చెప్పినట్లు చెప్పాడు వాసు.

# వట్టి చేతులు

జాతియ రహదారిపై లిక్కర్ బాటిల్స్ లోడు ఉన్న లారీ శరవేగంగా దూసుకుపోతుంది. డిసెంబర్ నెల, చలికాలం. ఉదయం ఆరు గంటలవుతున్నా... పొగమంచు... దుప్పటిలా పరచుకుంది. వాహనాలు లైట్లు వేసుకుని వస్తున్నాయి. జన సంచారం ఇంకా మొదలవలేదు.

చకటితో వెలుతురు దోబూచులాడుతుంది. అలాంటి సమయంలో.. రోడ్డు ప్రక్కన నిండా దుప్పట్టి ముసుగేసుకున్న ఓవ్యక్తి... లారీ ఆపమన్నట్లు చెయ్యి అడ్డుపెట్టాడు. అంతేకాదు, వేగంగా దూసుకు పోతున్న లారీ వెంట పడ్డాడు కూడా. మసక వెలుతురులో బాగా దగ్గరగా వస్తే గాని మనిషి కనిపించలేదు. ఎవరో పాసింజరు, ఏం అవసరం వచ్చిందో, ప్రొద్దుటే. ఎక్కడికి వెళ్ళాలో, ఎక్కించు కుంటే 'టీ' డబ్బులు వస్తాయే అనుకుంటూ సడన్ బ్రేక్ వేసాడు డ్రైవరు. అంతే! క్రీం..చ్ మన్న చప్పుడు. ఆగుతుందనుకున్న లారీ కాస్తా, ఆగకపోగా, షడన్ బ్రేక్ వల్ల పెద్ద చప్పుడుతో రోడ్డు అంచుకు పోయింది. చక్రాలు నాలుగూ గాల్లో తేలిపోయాయి. లారీకి కట్టిన తాళ్ళు తెగిపోవడంతో లిక్కరు బాటిల్స్ ఉన్న పేకింగ్‌లు రోడ్డుమీద పడ్డాయి.

ఆ ఉలికిపాటుకి... రోడ్డు ప్రక్కనున్న ఊరు మేల్కొంది. క్షణాలలో జనాలు పోగయ్యారు. కొందరి మంచితనంతో డ్రైవరు, క్లీనరు ప్రాణాలతో బయటపడ్డా కదల్లేకుండా ఉన్నారిద్దరూ. ఎలా తెలిసిందో పోలీసులు వచ్చారు. తోటి వాళ్ళే అంబులెన్సుకు ఫోన్ చేసారు. లారీ పరిస్థితి చూస్తే మాత్రం డ్రైవరు, క్లీనర్కి భయం పట్టుకుంది. ఫ్రీగా వస్తే ఫినాయల్ అయినా తాగేస్తారు జనాలు అన్నట్లు... నెమ్మది నెమ్మదిగా లిక్కరు బాటిల్స్ మాయమై పోతున్నాయి. ఎవరికి దొరికింది వాళ్లు అందిపుచ్చుకుంటున్నారు. కొన్ని పోలీసు జీపులోను చేరి పోయినాయి. కంచే చేను మేస్తుంటే ఏం చెయ్యగలం? చేసేది లేక సంగతి యజమానికి ఫోన్ చేసాడు డ్రైవరు. తల పట్టుకున్నాడు యజమాని. "నాకేమిటి చెప్పేది. అక్కడి పోలీసులకి ఫోన్ చెయ్యండి" కసురుకున్నాడు.

"వాళ్ళు వచ్చిన తరువాతే మొత్తం పోయినాయ్ సర్! ఇక్కడేమీ మిగల్లేదు" చెప్పాడు డ్రైవర్.

- పి.ఎల్.ఎన్.మంగారత్నం

**వార్త: ఫిబ్రవరి 9, 10 తేదిలలో శ్రీకాకుళంలోని 'కథానిలయం' 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharati+February+to+April+2019**

* * *